ప్రజాశక్తి
శనివారం 20 ఏప్రిల్ 2024 పేజీలు 8

విజయనగరం

పార్వతీపురం మన్యం

ఊపందుకున్న నామినేషన్లు

నామినేషన్ వేస్తున్న చీపురుపల్లి వైసిపి అభ్యర్థి బొత్స సత్యనారాయణ

- రెండోరోజు విజయనగరం జిల్లాలో పార్లమెంటుకు 6, అసెంబ్లీ స్థానాలకు 33
- మన్యం జిల్లాలో 10 నామినేషన్లు

ఉమ్మడి జిల్లాలో రెండోరోజు నామినేషన్ల పర్వం ఊపందుకుంది. శుక్రవారం విజయనగరం జిల్లాలో విజయనగరం పార్లమెంటు స్థానానికి 6, అసెంబ్లీ స్థానాలకు 33 నామినేషన్లు దాఖలయ్యాయి. విజయనగరం పార్లమెంటు స్థానానికి టిడిపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు నామినేషన్ వేశారు. ఆయన మొత్తం మూడు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి అందజేశారు. అదే పార్టీ అభ్యర్థిగా కలిశెట్టి రామలక్ష్మి కూడా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పి.ఆనంద సాగర్ నామినేషన్ వేశారు. అసెంబ్లీ స్థానాలకు సంభందించి విజయనగరం నియోజకవర్గంలో 4, గజపతినగరంలో 8, చీపురుపల్లిలో 3, ఎస్.కోటలో 4, నెల్లిమర్లలో 6, రాజాంలో 2, బొబ్బిలి నియోజకవర్గంలో 6 నామినేషన్లు దాఖలయ్యాయి.

ప్రజాశక్తి-విజయనగరం కోట/ పార్వతీపురంరూరల్

చీపురుపల్లి నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ తన నామినేషన్‌ను ఆర్‌డిఒ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి బి.శాంతికి అందజేశారు. అంతకుముందు చీపురుపల్లి మూడు రోడ్ల కూడలిలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆయనతో పాటు ఎంపి బెల్లాన చంద్రశేఖర్,జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, యువ నాయకులు బొత్స సందీప్ పాల్గొన్నారు. సాలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిగా డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారి సి.విష్ణుచరణ్‌కు తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు.

అరకు పార్లమెంట్ స్థానానికి 4.. అసెంబ్లీ స్థానాలకు 6

పార్వతీపురం మన్యం జిల్లాలో రెండోరోజు శుక్రవారం 10నామినేషన్లు దాఖలయ్యాయి. అరకు పార్లమెంటరీ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థిగా పాచిపెంట అప్పలనర్స నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా నిమ్మక జయరాజు, పాలక రంజిత్ కుమార్, వైసిపి అభ్యర్థి గుమ్మా తనూజా రాణి తరపున ఆమె ప్రతినిధి నామినేషన్‌లు వేశారు. వీరంతా నామినేషన్ పత్రాలను అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్‌కు అందజేశారు. పార్వతీపురం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బోనెల విజయ చంద్ర, స్వతంత్ర అభ్యర్థిగా గర్భాపు ఉదయభాను తమ (మిగతా..3లో)

నామినేషన్ వేస్తున్న సాలూరు వైసిపి అభ్యర్థి రాజన్నదొర

గజపతినగరంలో నామినేషన్ వేసేందుకు టిడిపి శ్రేణులతో ర్యాలీగా వస్తున్న అభ్యర్థి శ్రీనివాస్

ర్యాలీగా వెళ్తున్న సిపిఎం, వామపక్ష శ్రేణులు

ఉత్సాహంగా అప్పలనర్స నామినేషన్

- సిపిఎం అరకు ఎమ్‌పి అభ్యర్థికి మద్దతుగా భారీ ర్యాలీ
- తరలివచ్చిన ఇండియా బ్లాక్ నాయకులు, కార్యకర్తలు
- కోలాటం, థింసాతో అలరించిన గిరిజన యువతులు
- డప్పుల దరువు, మద్దతు నినాదాలతో హోరెత్తిన పార్వతీపురం

నామినేషన్ వేస్తున్న సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి/పార్వతీపురం రూరల్

అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నామినేషన్ శుక్రవారం దాఖలు చేశారు. పార్వతీపురం మన్యం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి (కలెక్టర్) నిశాంత్ కుమార్‌కు నామినేషన్‌పత్రాలను అందజేశారు. అప్పలనర్స వెంట ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, కిల్లో సురేంద్ర ఉన్నారు. అనంతరం అప్పనర్సకు మద్దతుగా పార్వతీపురం పాత బస్టాండ్ నుంచి మెయిన్ రోడ్డు, ఆర్టీసి కాంప్లెక్స్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఇండియా బ్లాక్ పరిధిలోని సిపిఎం, సిపిఐ, న్యూడెమోక్రసీ, లిబరేషన్, కాంగ్రెస్, ఆప్ ఆమ్‌ఆద్మీ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఆయా పార్టీల శ్రేణులు పార్టీ జెండాలు చేతబూని, మండుటెండను సైతం లెక్కచేయకుండా కొండకోనలు, వాగువంకలు దాటుకుంటూ తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన (మిగతా..3లో)

అభివాదం చేస్తున్న సిఐటియు, మిమ్స్ కార్మికులు, ఉద్యోగుల సంఘం నాయకులు

మిమ్స్ ఉద్యోగుల పోరాట విజయం

- సమస్యల పరిష్కారానికి యాజమాన్యం హామీ
- నేటి నుంచి విధులకు హాజరు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

సమస్యల పరిష్కరించాలని కోరుతూ సుమారు 80 రోజులుగా మిమ్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన పోరాడిన మిమ్స్ ఉద్యోగులు విజయం సాధించారు. అనేక నిర్బంధాలు, కేసులు, అరెస్టులను ఎదుర్కొని 14 రోజులు పాటు జైలుకు వెళ్లి వచ్చిన కార్మికులు చివరకు తమ సమస్యలను పరిష్కరించుకోగలిగారు. సిఐటియు పోరాటం, జిల్లాకు (మిగతా..3లో)

ప్రయివేటుకు మాంగనీస్ ధారాదత్తం

పర్యావరణ పరిరక్షణ గాలికి • ఆందోళనలో ప్రజానీకం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లాలో నిక్షిప్తమైవున్న మాంగనీస్ గనులను కారు చౌకగా ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతోంది. పర్యావరణ పరిరక్షణ పూర్తిగా గాలికి వదిలేసింది. దీంతో, ఓవైపు గనుల దోపిడి, మరోవైపు కాలుష్యంతో ప్రజానీకం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జిల్లా గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం, నెల్లిమర్ల, రాజాం, తెర్లాం మండలాలు మాంగనీస్ గనులకు పెట్టింది పేరు. ఇక్కడి భూగర్భంలో నిక్షిప్తమైవున్న గనులకు ప్రపంచ స్థాయిలో మంచి డిమాండ్ ఉంది. ఎపిలో మాంగనీస్ గనులనేసరికి ఈ ప్రాంతాలే గుర్తుకు వస్తాయి. గడిచిన 50ఏళ్ల క్రితం నుంచి సుమారు 30బ్లాకుల్లో మాంగనీస్ తవ్వకాలు జరుగుతున్నాయి. దేశ, విదేశాల్లో వీటిని వినియోగిస్తున్నారు. ఇనుము, కాపర్ వంటి రకరకాల లోహాలను కరిగించడంతోపాటు వివిధ రకాల తయారీకి మాంగనీస్ ఎంతో దోహదపడుతుంది. ఈ ప్రాంతంలోని మాంగనీస్ అత్యంత నాణ్యతగా ఉండడంతో సెయిల్, గెయిల్ వంటి ప్రభుత్వ రంగ స్టీల్‌ప్లాంటులకు కేటాయించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాంతంలోని సుమారు రెండు దశాబ్దాల కితం ఇక్కడి మాంగనీస్ గనులను కొత్తగా లీజుకు ఇవ్వకుండా నిలిపివేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సహజ వనరుల లీజు పద్ధతిని పెట్టుబడిదారులకు మరింత సులభతరం చేసి, ఓపెన్ బిడ్ రూపంలో కేటాయిస్తోంది. ఈ క్రమంలో ఎపి ఎంఎంసి (ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ కన్‌స్ట్రక్షన్) 1966ను సరళతరం (మిగతా..3లో)

మాంగనీస్ నిక్షిప్తమై ఉన్న గ్రామాలు ఇవే

- గరివిడి మండలం దేవాడ, కొండపాలెం, కోనూరు, దువ్వాం
- చీపురుపల్లి మండలం కర్లాం
- మెరకముడిదాం మండలం కొత్త కర్లాం
- నెల్లిమర్ల మండలం గరికిపేట, తంగుడుబిల్లి
- తెర్లాం మండలం గదబవలస
- రాజాం మండలం దార చీపురుపల్లి

బొత్స అప్పలనరసయ్య ఆస్తి రూ.20.11 కోట్లు

ప్రజాశక్తి- జామి

గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసిపి నుంచి పోటీ చేస్తున్న బొత్స అప్పలనరసయ్య తన అఫిడవిట్ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అప్పలనరసయ్య 8 బ్యాంకు ఖాతాల్లో రూ.4,85,000 నగదు చూపించగా, తన భార్య అనురాధ పేరిట 6 బ్యాంకు ఖాతాలలో రూ.4,15,000 నగదు ఉన్నట్లు చూపించారు. తన పేరిట 35 తులాలు బంగారం చూపగా, దాని విలువ రూ.22,75,000 ఉన్నట్లు అంచనా వేశారు. తన భార్య పేరిట 80 తులాలు ఉండగా, దాని విలువ రూ.52 లక్షలు ఉన్నట్లు అంచనా వేసినట్లు అఫిడవిట్‌లో పొందుపరిచారు. అప్పలనరసయ్య పేరున ఒక ఇన్నోవా కారు, భార్య పేరున ఐ 20 కారు ఉన్నట్లు చూపించారు. వ్యవసాయ భూమి 35.25 ఎకరాలు చూపగా, దాని మార్కెట్ విలువ రూ.1,43,27,500 ఉన్నట్లు అంచనా వేశారు. భార్య పేరున 10.97 ఎకరాలు ఉంది. దాని మార్కెట్ విలువ రూ. రూ.72,65,000 అంచనా వేసినట్లు పేర్కొన్నారు. ఆయన పేరున రూ.54లక్షల సైట్లు, భార్య పేరున రూ.1,06,79,600 విలువైన సైట్లు ఉన్నాయని, ఇవి కాకుండా రూ.18,61,200 కమర్సియల్ భవనాలు, భార్య పేరున మరో రూ.58.13లక్షలు విలువ గల భవనాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయన పేరున రూ.3,24,60,000 రెషిడెన్సియల్ భవనాలు, భార్య పేరిట రూ.2,37,57,600 విలువ గల రెషిడెన్సియల్ భవనాలు ఉన్నాయి. ఇక ఉమ్మడి కుటుంబ ఆస్తులు కింద ఇల్లు రూ,1,80,13,000 విలువ, కమర్షియల్ భవనాలు రూ.6,80,50,000 విలువ ఉన్నట్లు చెప్పారు. సైట్లు కింద రూ.49,82,900 విలువ గల ఆస్తులు, రూ.1,90,000 విలువ గల వ్యవసాయ భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. అప్పులు కింద రూ.1,15,79,840 లెక్కలు చూపించారు. అప్పలనరసయ్య పేరిట ఎటువంటి కేసులు లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

మళ్లీ ఆదరించండి : రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు

రానున్న ఎన్నికల్లో వైసిపిను మళ్లీ గెలిపించాలని డిప్యూటీ సిఎం రాజన్నదొర కోరారు. శుక్రవారం నామినేషన్ వేసిన అనంతరం ఆయన పట్టణంలోని మెయిన్ రోడ్‌లో దుకాణాల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో సిఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని చెప్పారు. పేదరికమే అర్హత గా సంక్షేమ పథకాల పంపిణీ జరిగిందన్నారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాల మధ్య తేడాను గమనించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా పట్టణంలో ఏ వ్యాపారిని ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. మరోసారి అవకాశమిస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తానని రాజన్నదొర చెప్పారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి పేరిట వస్తున్ననాయకులను నమ్మవద్దని చెప్పారు. చంద్రబాబు ఎంతటి వెన్నుపాటుదారో గతంలో చూశామన్నారు. ఈ కూటమిని ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని చెప్పారు. మరోసారి తప్పనిసరిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు జర్జాపు ఈశ్వరరావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్జాపు సూరిబాబు, జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు రాపాక మాధవరావు, పప్పల లక్ష్మణరావు, గొర్లి వెంకటరమణ, డిసిఎంఎస్ డైరెక్టర్ పిరిడి రామకృష్ణ, వైసిపి నాయకులు గిరి, చిన్నిదొర, హరి, బాలాజీ, లింగాల సింహాచలం పాల్గొన్నారు.

'రాజన్నదొరకు మతి భ్రమించింది'

ప్రజాశక్తి- సాలూరు

వైసిపి అభ్యర్థి రాజన్నదొర కి మతి బ్రమించిందని టిడిపి అభ్యర్థి సంధ్యారాణి అన్నారు.శుక్రవారం ఆమె నామినేషన్ దాఖలు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తానొక్కడే గిరిజనుడినని, మిగిలిన వారంతా నకిలీలని ఆయన పదేపదే చెప్పుకోవడం హాస్యాస్ప దంగా ఉందన్నారు.జగన్ మోహన్ రెడ్డి కి రాయి తగిలితే రాజన్నదొరకి మతి బ్రమించినట్లు వుందని ఎద్దేవా చేశారు. రాష్ణంలో అరాచక పాలన అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.18 ఏళ్ళలో ఎమ్మెల్యే గా రాజన్నదొర నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి ఏమీ లేదని చెప్పారు.ఏ ప్రాజెక్టు లు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.పెద్దగెడ్డ ప్రాజెక్టు టిడిపి హయాంలో మంజూరయిందని, విఆర్ఎస్ ప్రాజెక్టు తన తండ్రి ఎమ్మెల్యే గా వున్నప్పుడు మంజూరైందని చెప్పారు.మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజ్ దేవ్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం చాలా వెనుకబడిందని చెప్పారు.ప్రజలు మార్పు కోరుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చెప్పారు.వారి వెంట టిడిపి నాయకులు నిమ్మాది తిరుపతిరావు, చలుమూరి వెంకటరావు,జి.వేణుగోపాల్ వున్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే

నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ

ప్రజాశక్తి-భోగాపురం

రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ధీమా వ్యక్తం చేశారు. మండలంలో నంది గాం పంచాయతీలో శుక్రవారం వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గరే మురళి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గతసారి మంచి మెజార్టీతో గెలిపించారని, అందుకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. మూడోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్ఆర్ఐలను నమ్మి ఓటు వేయొద్దని కోరారు.

డెంకాడ: ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

కార్యక్రమంలో నాయకులు పదాల శ్రీనివాసరావు, భాను, కందుల రఘుబాబు, ఉప్పాడ శివారెడ్డి, రమేష్‌రాజు, బైరెడ్డి యర్రప్పలనారాయణ, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొల్లి రామ్మూర్తి, కర్రోతు వెంకటరమణ, గరే సంజీబు పాల్గొన్నారు.

పినతాడివాడలో వైసిపి ప్రచారం

డెంకాడ: మండలంలోని పినతాడివాడలో వైసిపి నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి బంటుపల్లి వెంకటవాసుదేవరావు, ఎమ్మెల్యే కుమారుడు ప్రదీప్ నాయుడు, మణిదీప్ నాయుడులు పాల్గొని ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడును గెలిపించుకోవాలన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి ఆమె భర్త ప్రసాద్ మిరాకిల్ సంస్థ కోసం పేదల భూములను కొట్టేసారని ఆరోపించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడును, ఎమ్‌పిగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినతాడివాడ సర్పంచ్ లంక లక్ష్మణరావు, ఎంపిటిసి విజినగిరి అచ్చం నాయుడు, మాజీ సర్పంచ్ వాళ్ళ వెంకట్రావు, వైస్ సర్పంచ్

భోగాపురం: ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడ్డుకొండ

రేవల్ల అప్పలనాయుడు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకుతు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

రామభద్రపురం: రామభద్రపురం మండల కేంద్రంలో గూడెపువీధికి చెందిన 50 కుటుంబాలు వైసిపిలో చేరాయి. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో సీనియర్ నాయకుడు కనిమెరక అప్పారావు ఆధ్వర్యాన వారంతా ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ అధ్యక్షులు రామకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ సింహాచలం నాయుడు, పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన

ప్రజాశక్తి-బాడంగి

నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని టిడిపి బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన అన్నారు. శుక్రవారం మండలంలోని పినపెంకి, పి.వెంకమ్మ పేట, ఆకులకట్ట గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడుతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి టిడిపి అధినేత చంద్రబాబు హయాంలోనే జరిగిందని బేబినాయన తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పల స్వామి, టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, బిసి సాధికార పార్లమెంట్ కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు, సర్పంచ్ ఉయ్యాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రావిపల్లి సింహాచలం పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో బేబినాయన ఎన్నికల ప్రచారం

బొబ్బిలి: మున్సిపాలిటీలో ఇందిరమ్మ కాలనీలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ఎన్నికల ప్రచారం చేశారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బేబినాయన

బేబినాయనకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే తెంటు రాజా, జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి, బాబు పాలూరి, బిజెపి కన్వీనర్ మరిశర్ల రామారావునాయుడు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో బేబినాయనను గెలిపించాలని కోరారు.

వైసిపికి భారీ షాక్

ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు సొంత గ్రామం పక్కిలో వైసిపికి షాక్ తగిలింది. బంకురు బాబూరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు తెంటు అప్పల నాయుడు, నాయకులు బంకురు లక్ష్మినారాయణమ్మ, బంకురు అప్పలనాయుడు, ఎస్.శంకరరావు, ఎస్.అప్పల నాయుడు, ఆర్.సత్యనారాయణ, తదితరులు వైసిపిని వీడి.. టిడిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. మండలంలోని చింతాడ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు చింతాడ జ్యోతి, కర్రి తిరుపతిరావు, వై.సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ కర్రి సత్యనారాయణ, తదితర సుమారు 100 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. పట్టణంలోని 26వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు, రామభద్రపురం మండలం ఎస్.సీతారాంపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి.

వాలంటీర్ల జీవితాలతో చెలగాటం

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప

ప్రజాశక్తి-వేపాడ

వాలంటీర్ల జీవితాలతో వైసిపి నాయకులు చెలగాటం ఆడుతున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వేపాడలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇంతవరకు గ్రామ వాలంటీర్లకు గౌరవ వేతనంగా రూ.5 వేలు ఇచ్చి, వెట్టిచాకిరీ చేయించుకున్నారని తెలిపారు. వాలం టీర్లను ఎన్నికల్లో ఉపయోగించుకొని మళ్లీ అధికా రం చేజిక్కించుకోవాలని, తమ విధులకు రాజీనా మా చేయాలని ఒత్తిడి పెంచుతున్నారని ఆరోపిం చారు. టిడిపి అధికారంలోకి వస్తే, తమను మళ్లీ విధుల్లోకి తీసుకుంటారో, లేదోనని కొంతమంది వాలంటీర్లు రాజీనామా చేయడం లేదని, టిడిపికి దగ్గరవుతున్నారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ వాలంటీర్లను విధులకు దూరంగా

ఉంచాలని ఆదేశించిందని, ఆ నిందను టిడిపి అధినేత చంద్రబాబుపై మోపడం దారుణమని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించారు తప్ప వారిని తొలగించే ప్రసక్తే లేదని చంద్రబాబు ప్రకటించడంతో అధికార పార్టీలో ఆందోళన మొదలైందన్నారు. సిఎం జగన్ మాయలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

భూ ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-రామభద్రపురం

అట్రాసిటీ కేసు పెడతామంటూ దౌర్జన్యం చేస్తూ, భూఆక్రమ ణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బూసాయవలసకు చెందిన కోరుకొండ సత్యనారాయణ, కేతిరెడ్డి వేణు, తదితరులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. బూసాయవలస జాతీయ రహదారి పక్కన సర్వే నంబర్ 58-10బిలో తమ పేరిట సుమారు 35 సెంట్ల మెట్టు భూమి ఉందని, ఈ భూమిని పోలీసు శాఖలో పనిచేస్తున్న దుక్క శంకరరావు, ఆర్‌టిసి బస్సు డ్రైవర్ దుక్క త్రినాథ్ కాజేయాలని చూస్తున్నారని ఆరోపించారు. గతంలో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా, శంకరరావు అదే శాఖలో పనిచేయడం వల్ల అట్రాసిటీ కేసు పెడతామంటూ తమను బెదిరిసు న్నారని వాపోయారు. అనంతరం ఎఎస్ఐ చిన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఎఎస్ఐకు వినతినిస్తున్న గ్రామస్తులు

నాణ్యమైన విద్య అందివ్వాలి

ప్రజాశక్తి-బాడంగి

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని డిప్యూటీ డిఇఒ మోహనరావు ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో తరగతులకు వెళ్లి విద్యార్థులతో చదివించడం, రాయించడం, ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టడం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం రుచికరమైన భోజనం విద్యార్థులకు

విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డిఇఒ మోహన్‌రావు

పెట్టాలని ఎండిఎం ఏజెన్సీకి సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఇఒ ఎం.రాజేశ్వరి, హెచ్‌ఎం దత్తి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

అగ్నిప్రమాదాలపై జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి-శృంగవరపుకోట

అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ప్రతిఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖాధికారి షేక్ మదీనా సూచించారు. అగ్రిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీసాయికృష్ణ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రదర్శన వివరించారు.

టిడిపి నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- వేపాడ, విజయనగరం కోట

టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. విజయనగరంలో అదితి గజపతిరాజు, వేపాడలో కోళ్లలలితకుమారి శుక్రవారం రాత్రి ప్రచార రథంపై నుంచి ప్రచారం చేశారు.

వేపాడ మండలంలోని వేపాడ, వల్లంపూడి గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమిని గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గొంప వెంకట్రావు, గుమ్మడి భారతి, దాసరి లక్ష్మి, సేనాపతి గణేష్, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి, జనసేన ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం కోట: రాష్ట్రంలో రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమేనని విజయనగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో తోటపాలెం రామాలయం జంక్షన్, ధర్మపురి కాలేజ్ జంక్షన్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడుని ఎమ్‌పిగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, రాష్ట్ర బిసి నాయకులు వేచలపు శ్రీనివాసరావు, అవనాపు విజయ్, పిల్లా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేపాడలో ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి కోళ్లలలితకుమారి, నాయకులు గొంప వెంకటరావు

వీరఘట్టంలో జయకృష్ణ ప్రచారం

వీరఘట్టం: మండల కేంద్రంలోని శుక్రవారం ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణను గెలిపించాలని కోరుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి నాయకులు ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటును నిమ్మక జయకృష్ణ గాజు గ్లాసు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, కర్రీ నాగభూషణరావు, జనసేన నాయకులు కె.సాయిపవన్, అచ్చుత తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అప్పలనర్స నామినేషన్

(మొదటిపేజీ తరువాయి)

గిరిజన యువతులు, మహిళలు థింసా, కోలాటంతో సందడి చేశారు. గిరిజన సంప్రదాయ వాయిద్యాలు, డప్పుల దరువులు, అప్పలనర్సకు మద్ధతుగా చేసిన నినాదాలతో పార్వతీపురం మెయిన్‌రోడ్డు మారుమ్రోగింది. ర్యాలీ అనంతరం బెలగాం రైల్వే స్టేషన్‌కు సమీపంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అధ్యక్షతన జరిగిన సభలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియాం బాబూరావు మాట్లాడుతూ సిపిఎం అభ్యర్థిగెలుపుతోనే ఆదివాసీ గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు. గత పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజన, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు చేసిందని, ఇందుకు రాష్ట్రంలోని వైసిపి, అంతకు ముందు టిడిపి ప్రభుత్వాలు కూడా వంతపాడాయని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి, టిడిపిలకు ఓటేస్తే బిజెపికి ఓటేసినట్టేనని చెప్పారు.

అప్పలనర్స గెలుపుతోనే గిరిజనులకు రక్షణ

అరకు పార్లమెంట్ అభ్యర్థి అప్పలనర్స గెలుపుతోనే గిరిజనుల ప్రాథమిక హక్కులు, చట్టాలకు రక్షణ సాధ్యమౌతుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి అన్నారు. బిజెపిని ఓడించకపోతే సగటు ప్రజానీకం మరిన్ని ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే గడిచిన పదేళ్లలో ఎదరికాన్ని పెంచారన్నారు. ఇక్కడి ఉన్న ఖనిజాన్ని సులువుగా దోచుకునేందుకు ఏజెన్సీలో పెద్దపెద్ద రోడ్లు వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికీ తాగునీటికి కటకటలాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. విద్య, వైద్య సదుపాయాలను కూడా కల్పించడం లేదన్నారు. అప్పలనర్స గెలుపు హక్కులను కాపాడుకోవడమేనని అన్నారు.

బిజెకి బుద్ధి చెప్పాలి : సిహెచ్ఎన్నార్

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న బిజెపికి ప్రస్తుత ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇండియా బ్లాక్ బలపర్చిన సిపిఎం అభ్యర్థులను గెలిపించడం ద్వారా దేశ ప్రయోజనాలు, హక్కులు పరిరక్షించుకోగలమని, లేదంటే దేశం, రాష్ట్రం, ముఖ్యంగా అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు మరింత నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో నీతికి, అన్యాయానికి మధ్య పోటీజరుగుతోందని అన్నారు. సిపిఎం అభ్యర్థి అప్పలనర్స ప్రజా సమస్యలపై పోరాడినందుకు జైలుకు వెళ్తే, బిజెపి అభ్యర్థి గీత అవినీతి, అక్రమాల కేసులో జైలుకు వెళ్లారని అన్నారు. వైసిపి అభ్యర్థి కూడా బిజెపికి తొత్తు వంటిదేనన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు డి.వర్మ, లిబరేషన్ నాయకులు పి.సంఘం మాట్లాడుతూ పదేళ్లపాటు కార్పొరేట్లకు దోచిపెట్టిన బిజెపికి ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలని అన్నారు. అప్పలనర్స గెలుపునకు ఊరూరా కదిలించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గౌరీశంకర్ మాట్లాడుతూ బిజెపి, వైసిపి ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీలు తీరని ద్రోహంచేస్తున్నాయని విమర్శించారు. ఇటువంటి నేపథ్యంలో ఇండియా బ్లాక్ బలపర్చిన సిపిఎం అభ్యర్థిని ఎంపీగా గెలిపించాలని కోరారు.

బిజెపి సంకల్ప పత్రంలో విభజన హామీలేవి? : అప్పలనర్స

సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పి.అప్పలనర్స మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాకు నిధులు వంటివి బిజెపి ప్రకటించిన సంకల్ప పత్రంలో ఇవేవీలేవన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రయోజనం కోసం బిజెపితో పొత్తుపెట్టు కుంటున్నట్టు టిడిపి, జనసేన కలిసి బిజెపితో పొత్తుపెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో గిరిజనులు ఎక్కువగా చనిపోతున్నారని, వైద్య, వైద్య సదుపాయాలు కూడా తగినంతగా లేవన్నారు. తనుకు అవకాశం ఇస్తే ప్రజల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని అన్నారు. ఆదివాసీగా చెప్పుకుంటున్న నకిలీ గిరిజనులను పాలక పార్టీలో ప్రోత్సహిస్తున్నాయి. కొత్తపిల్లి గీత కూడా నకిలీ గిరిజనురాలు కాదని గతంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రకటించినప్పటికీ, దబాయింపుతో పోటీ చేస్తున్నారని విమర్శించారు. కోర్టులో తాత్కాలికంగా ఉపసమనం ఉన్నప్పటికీ గిరిజనులు తగిన బుద్ధిచెప్తారన్నారు. గీత గతంలో ఆర్థిక నేరం కేసులు జైలు జీవితం అనుభవించారని, అటువంటి వ్యక్తి అదివాసీల ప్రయోజనాలు కాపాడుతామంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ, సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి, రైతుసంఘం రాష్ట్ర నాయకులు ఎం.సూర్యనారాయణ, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శివర్గం, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

సీతంపేట: అగ్నిమాపక శాఖ వారోత్సవాలు ఆరో రోజు పాలకొండ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి, పాలకొండ పట్టణంలో గల కోటదుర్గ ఆసుపత్రిల వద్ద పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు, కేంద్ర సిబ్బంది ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే డ్యూటీలో ఉండే సిబ్బంది అగ్ని అలారం టీం, రెస్క్యూ టీమ్, అగ్నిమాపక టీం, ప్రథమ చికిత్స టీం, మీడియా నిర్వహణ టీమ్‌లుగా ఏర్పడి కదలలేని స్థితిలో ఉన్న పేషెంట్లను సురక్షిత ప్రదేశానికి తరలించే పద్ధతిలను వివరించారు. కార్యక్రమంల ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-బాడంగి

మండలంలోని ఆనవరం గ్రామానికి చెందిన తూముల విజయకుమార్(23) కడుపునొప్పిని భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మూడేళ్లగా కడుపునొప్పితో బాధపడుతున్న ఆయన జీవితం విరక్తిచెంది గ్రామ సమీపంలో అరటితోట పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య చికిత్సకోసం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ శుక్రవారం ఉదయం మరణించాడు. తండ్రి తూముల కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జయంతి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

పశువుల పాక దగ్ధం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని లక్ష్మీపురంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పశువుల శాల దగ్ధమైంది. ఈ సంఘటనలకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని లక్ష్మీపురం పాతవీధిలో పెరుమాల లక్ష్మణరావు, లక్ష్మీనారాయణ పశువులశాల మీద ఉన్న విద్యుత్ తీగెల రాపిడితో మంటలు చెలరేగి పశువుల శాలపై నిప్పులు రాలాయి. దీంతో పశువుల శాల తో పాటు అందులో ఉన్న కలప కూడా పూర్తిగా దగ్ధమైంది. వెంటనే బొబ్బిలి అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా, సిబ్బంది మంటలను అదుపు చేశారు. గతంలోనూ విద్యుత్ తీగెల నుంచి నిప్పులు వస్తున్నాయని, ఈ విషయమై విద్యుత్‌శాఖాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యుత్‌తీగెలు సరిచేసి సహాయం చేయాలని కోరారు.

4ఎకరాల్లో జీడి తోట అగ్నికి ఆహుతి

లబోదిబోమంటున్న రైతులు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని దొరకెక్కువలో నాలుగు ఎకరాల్లోని జీడి తోట అగ్నికి ఆహుతి కావడంతో గిరిజన రైతులు జీలకర్ర కియా, తాడంగి సింహాద్రి, తాడంగి రామారావు లబోదిబోమంటున్నారు. చెట్లు పంటకు వచ్చే సమయంలో కాలి బూడిదవ్వడంతో ఏం చేయాలో తెలియక తోచడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన జీవనాధారమైన జీడి పంటపైనే ఆశలు పెట్టుకుని బతుకు జీవనం సాగిస్తున్నామన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మంట పెట్టడంతో జీడి తోట అంతా వ్యాపించి పూర్తిగా బూడిద అయిందని తెలిపారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు.

మిమ్స్ ఉద్యోగుల పోరాట విజయం

(మొదటిపేజీ తరువాయి)

చెందిన రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో చర్చల్లో పలు సమస్యల పరిష్కారానికి యాజమాన్యం హామీ ఇచ్చింది. ఇందులో ప్రధానంగా ఏటా 7.5శాతం వేతనాలు పెంపు, డిఎలు అమలు, కాంట్రాక్టు వర్కర్స్‌కు చట్ట రావాల్సినవన్నీ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించింది. బదిలీలు, వేధింపులు లేకుండా ఏమైనా సమస్యలుంటే కమిటీ ఆధ్వర్యాన చర్చించేం దుకు, కార్మికులు, ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈనేపథ్యంలో ఉద్యోగులంతా శనివారం నుంచి విధులకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా కెఎల్‌పురంలోని ఎన్‌పిఆర్ భవనంలో శుక్రవారం మిమ్స్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జైలు నుంచి విడుదలై వచ్చిన ఉద్యోగులను, సిఐటియు నాయకులను ఉద్యోగులు, కార్మికులు అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టివి రమణ, ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, జిల్లా కార్యదర్శి ఎ.జగన్మోహన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.సుధారాణి, జిల్లా కమిటీ సభ్యులు కె. రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న నామినేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కె.హేమలతకు అందజేశారు.

పాలకొండ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిగా విశ్వాసరాయి కళావతి రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారికి నామినేషన్ అందజేశారు. సాలూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా పీడిక రాజన్న దొర ఒక సెట్ నామినేషన్ పత్రాలను, టిడిపి అభ్యర్థి గుమ్మడి సంధ్యా రాణి రెండు సెట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సి.విష్ణుచరణ్‌కు అందజేశారు. కురుపాం నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిగా పాముల పుష్ప శ్రీవాణి రిటర్నింగ్ అధికారి వి వెంకట రమణకు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు శాసన సభ నియోజక వర్గాలకు ఏడు నామినేషన్లు, అరకు పార్లమెంటుకు నాలుగు నామినేషన్లు దాఖలఅయ్యాయి.

ప్రయివేటుకు మాంగనీస్ ధారాదత్తం

(మొదటిపేజీ తరువాయి)

చేసి, 2022 మార్చి 14న ఎపి ఎంఎంఎఆర్‌ను విడుదల చేసింది. ఇందులో భాగంగా జిఒ నెంబర్ 30, 14లను తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే విజయనగరం జిల్లాలోని వివిధ మండలాల్లోవున్న మాంగనీస్ గనులను వివిధ ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టింది. 56లక్షల మెట్రిక్ టన్నులు మాంగనీస్ గల గిరివిడి మండలం దేవాడ బ్లాక్‌ను మహాలక్ష్మీ మినరల్స్ అనే ప్రైవేట్ కంపెనీ దక్కించుకుంది. జిల్లాలోని సుమారు 19మాంగనీస్ బ్లాకులను ఆర్‌బిఎస్ఎస్‌డి-2, మోర్ ఎల్లాయిస్ వంటి కంపెనీలు దక్కించుకుంది. 2022 నవంబర్ 22న కొండపాలెం బ్లాక్ తవ్వకాలకు డిసెంబర్ 21న అధికారులు ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు తీవ్ర అభ్యంతరం తెలిపిన సంగతి తెలిసిందే. గరిడివి మండలం దేవాడ బ్లాక్ తవ్వకాలపైనా ఇప్పట్లో ఆందోళన వ్యక్తమైంది. జిల్లా అత్యంత వెనుకబడి ఉన్నందున స్టీల్, ఫెర్రో ఎల్లాయిస్ వంటి పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో ఏర్పాటుచేసి, వాటికి స్థానికంగావున్న మాంగనీస్ గనులను కేటాయించాలని ఈ గ్రామాల్లోని ప్రజలు, కార్మికులు డిమాండ్ చేశారు. నివాసాలకు కేవలం 500మీటర్ల దూరంలో తవ్వకాలు చేపడితే కాలుష్య సమస్య ఎదుర్కోవాల్సివస్తుందని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయని కూడా స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని అధికారులు చెప్పినప్పటికీ ఆచరణలో అటువంటి చర్యలేవీ కనిపించడం లేదు. మరో వైపు తవ్వకాలకు అనుమతులు చకచకా ఇచ్చేస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం, గతంలో చంద్రబాబు ప్రభుత్వం బిజెపి విధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నాయని, ప్రస్తుత ఎన్నికల్లో పాలకపార్టీలకు బుద్ధిచెప్పాలని జనం చర్చించుకుంటున్నారు.

మాంగనీస్ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

అత్యంత విలువైన, నాణ్యమైన మాంగనీస్ గనులు నిక్షిప్తమైవున్న చీపురుపల్లి నియోజకవర్గంలో స్టీల్, ఫెర్రోఎల్లాయిస్ తదితర మాంగనీస్ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. తద్వారా విజయనగరం జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంది. వలసలు నివారించవచ్చు. ఇక్కడి విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల ఈ ప్రాంతం మరింత దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కోవాల్సివస్తుంది.

- తమ్మినేని సూర్యనారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి.

నామినేషన్ల సందడి

నామినేషన్ వేస్తున్న ఎస్.కోట వైసిపి అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో శుక్రవారం నామినేషన్ల సందడి నెలకొంది. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఆయా పార్టీల శ్రేణులు హడావుడి చేశారు. అభ్యర్థుల వెంట ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ర్యాలీలు నిర్వహించారు.

– ప్రజాశక్తి, విలేకర్ల బృందం

నామినేషన్ వేస్తున్న విజయనగరం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు

నామినేషన్ వేస్తున్న గజపతినగరం వైసిపి అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య

నామినేషన్ వేస్తున్న విజయనగరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి సతీష్‌కుమార్

నామినేషన్ వేస్తున్న నెల్లిమర్ల జనసేన అభ్యర్థి లోకం మాధవి

నామినేషన్ వేస్తున్న బొబ్బిలి వైసిపి అభ్యర్థి శంబంగి వెంకట చినప్పలనాయుడు

నామినేషన్ వేస్తున్న గజపతినగరం టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్

నామినేషన్ వేస్తున్న రాజాం టిడిపి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్

నామినేషన్ వేస్తున్న పాలకొండ వైసిపి అభ్యర్థి విశ్వసరాయి కళావతి



నామినేషన్ వేస్తున్న విజయనగరం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి మీసాల గీత

నామినేషన్ వేస్తున్న పార్వతీపురం టిడిపి అభ్యర్థి బోనెల విజయచంద్ర

నామినేషన్ వేస్తున్న కురుపాం వైసిపి అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి

వైసిపి అరకు ఎమ్‌పి అభ్యర్థి తనూజారాణి తరపున నామినేషన్ వేస్తున్న ఆమె భర్త

నామినేషన్ వేస్తున్న సాలూరు టిడిపి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
శనివారం
20 ఏప్రిల్ 2024

నేటికీ చిన్నచూపే?

- ఏజెన్సీ జీవగెడ్డలపై పాలకుల నిర్లక్ష్యం
- అభివృద్ధికి నోచని సాగునీటి వనరులు
- ప్రతి ఏటా కరువే

ఏజెన్సీ ప్రాంతంలో జీవగెడ్డలు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఏళ్ల తరబడి అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలు వీటిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఎన్నికల వాగ్దానాల్లో చిన్న తరహా సాగునీటి వనరుల అభివృద్ధి కోసం హామీలిచ్చిన నేతలు.. తీరా అధికారం చేపట్టాక నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆనవాయితీగా మారింది. దీంతో ఏజెన్సీలో సాగునీరు లేకుండా పోయింది. ఫలితంగా పంటలకు సాగునీరు అందక కరువు ఏర్పడి బీడు భూములుగా మారుతున్నాయి.

ప్రజాశక్తి–గుమ్మలక్ష్మీపురం

కురుపాం నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతంలో కొండల్లో అనేక జీవగెడ్డలు ప్రవహిస్తున్నాయి. వీటిపై చిన్నచిన్న ప్రాజెక్టులు నిర్మిస్తే వేలాది ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందే అవకాశం ఉంది. గిరిజనుల పట్ల పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధులు అలసత్వం కారణంగా గత 20 ఏళ్లుగా సాగునీటి వనరులపై చిన్న చూపు కనిపిస్తోంది. కొత్త వాటిని నిర్మించడం లేదు సరి కదా? ఉన్నవాటినైనా అభివృద్ధి పరిచే ఆలోచన లేకపోవడం గిరిజన రైతులకు శాపంగా మారింది. ఎన్నికల సమయాల్లో, బహిరంగ సమావేశాలకు ఆయా ప్రాంతాలకు వచ్చిన సందర్భాల్లో ప్రతిపాదనల హామీలే తప్ప పనులు చేపట్టక పోవడంతో వాటి అభివృద్ధి జాడ కానరాలేదు. దీంతో పంట పొలాలకు సాగునీరు అందక గిరిజన రైతులు నష్టపోతున్నారు. ప్రతి ఏడాది వర్షాధారంపైనే ఆధారపడి పంటలు వేసుకోవలసిన దుస్థితి దాపురించింది. సకాలంలో వర్షాలు లేకుంటే ఆ ఏడాది కరువే.

ప్రతిపాదనలకే పరిమితమైన సీమలగూడ మినీ రిజర్వాయర్

పిచ్చి మొక్కలతో నిండిన కొత్తగూడ చెక్ డ్యామ్

ప్రతిపాదనలతో సరి

- గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో ఉన్న సీమలగూడ మినీ రిజర్వాయర్ అభివృద్ధి కోసం రూ.కోటి నుంచి రూ.3 కోట్ల వరకు మూడు సార్లు ప్రతిపాదనలు చేశారు. కార్యరూపం దాల్చలేదు. ఈ రిజర్వాయర్ అభివృద్ధిలోకి తీసుకువస్తే సమీపంలోని కేదారిపురం, కేదారిపురం కాలనీ, కుంభయ్యగూడ, సీమలగూడ తదితర పది గ్రామాల్లో 1500 ఎకరాలకు సాగునీరు అందుతుంది.
- గంగ్రె సమీపంలో ఉన్న చెక్‌డ్యామ్ మరమ్మతులకు గురైంది. దీన్ని అభివృద్ధి పరిస్తే సమీపంలోని 1500 ఎకరాలకు సాగునీరు అందుతుంది.
- కురుపాం మండలం గుమ్మిడిగెడ్డ రిజర్వాయర్ నిర్మాణం చేపడితే 15 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. కేవలం రూ.5 కోట్ల ఖర్చుతో కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ, గరుగుబిల్లి మండలాల్లోని 52 గ్రామాల రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతుంది.
- పనసభద్ర సమీపంలో ఉన్న డేకురాయి వద్ద చెక్‌డ్యామ్ నిర్మిస్తే 1500 ఎకరాలు సాగయ్యే అవకాశాలున్నాయి. వలస బల్లేరు వద్ద చెక్‌డ్యామ్ కడితే వెయ్యి ఎకరాల భూములు సస్యశ్యామలం అవుతాయి.
- కొలిస వద్ద చెక్‌డ్యామ్ నిర్మిస్తే 750 ఎకరాల బీడు భూములు సాగులోకి వస్తాయి.
- కేదారిపురం గెడ్డ, దేరువాడగెడ్డ, తాడికొండగెడ్డ, డేకురుగెడ్డ తదితర గెడ్డలు, వాగులపై మినీ రిజర్వాయర్ల నిర్మాణానికి రూ.50 కోట్లు ఖర్చు చేస్తే గిరిజన ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది.

ఉపాధి లేదు.. పంటలు పండవు

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు. సాగు చేద్దామంటే నీరు లేక పంటలు పండటం లేదు. అటవీ ఫలసాయాలకు గిట్టుబాటు ధర లేదు. ప్రభుత్వాల సహకారం లేక కరువుతో బతుకు బరువై వలసలు పోతున్నారు.

– పాలక క్రాంతి కుమార్, సర్పంచ్, దుమ్మంగి

సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలి

ఏజెన్సీ ప్రాంతంలో పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్న సాగునీటి వనరులపై ఐటిడిఎ అధికారులు దృష్టిసారించి అభివృద్ధి చేయాలి. ఏడాది పొడవునా పంట పొలాలకు సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలి. గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వలసలను నివారించాలి.

– కోలక అవినాష్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి

కదిలిన ఎర్రదండు

మాట్లాడుతున్న మాజీ ఎంపి మిడియం బాబూరావు

అభివాదం చేస్తున్న సిపిఎం ఎమ్‌పి అభ్యర్థి అప్పలనర్స

కోలాటం ఆడుతున్న మహిళలు

ప్రదర్శనగా వస్తున్న సిపిఎం శ్రేణులు

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు జెవి సత్యనారాయణమూర్తి

గిరిజన మహిళల థింసా నృత్య ప్రదర్శన

సమావేశంలో మాట్లాడుతున్న కోలగట్ల వీరభద్రస్వామి

మరోసారి అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సంక్షేమ పాలన అందించేందుకు మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శుక్రవారం నగరంలోని 15వ డివిజన్ అద్దేపల్లి వారి వీధి నుండి జరిగిన ఎన్నికల ప్రచారం సాగింది. అనంతరం స్థానిక కార్పొరేటర్ అల్లు చాణక్య, గుజ్జల నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి ప్రదాతగా కోలగట్ల వీరభద్ర స్వామి ఐదేళ్లలో చేసిన కృషి మరువరానిదన్నారు. మరింతగా మంచి పాలన అందాలంటే మరోసారి వైసిపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని కొత్తపేట జంక్షన్ లో వైసిపి జోనల్ కార్యాలయాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 23న చెల్లూరు జంక్షన్ వద్దకు చేరుకుంటుందని, అక్కడ జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని పలు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. 14వ డివిజన్ 17వ నెంబర్ సచివాలయం సంబంధించిన పలువురు వాలంటీర్లు రాజీనామాలు చేశారు. 32వ డివిజన్లో 17 మంది, 35 డివిజన్లో 17 మంది, 36వ డివిజన్లో 12 మంది, 45వ డివిజంలో 10 మంది, 46వ డివిజన్లో 13 మంది, 47వ డివిజన్లో 14 మంది, 50వ డివిజన్లో 18 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామా లేఖలను సచివాలయ కార్యదర్శులకు అందజేశారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి-పాలకొండ

మండలంలోని పొట్లిలో వైసిపి నాయకులు, సర్పంచ్ గొర్లె కృష్ణతో పాటు 30 మంది వరకు జనసేనలో చేరారు. శుక్రవారం వారందరిని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి జయకృష్ణ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, ఎఎంసి మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, బిజెపి నాయకులు సునీత తదితరులు ఉన్నారు.

ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో న్యూరో ఐసియు ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం కోట

నగరంలో క్వీన్ ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో న్యూరో ఐసియు విభాగాన్ని శుక్రవారం ప్రారంభించారు. జెడ్పి చైర్మన్ కుమార్తె మజ్జి సిరి సహస్ర ఈ విభాగాన్ని ప్రారంభించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అధునాతన సౌకర్యాలకోసం అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో అతి తక్కువ ఫీజులతో రోగులకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

న్యూరో ఐసియు విభాగాన్ని ప్రారంభిస్తున్న సిరిసహస్ర

ఖర్చు చేసే ప్రతిపైసా అభ్యర్థుల ఖాతాల్లో వేయాలి

- జిల్లా వ్యయ పరిశీలకుల బృందం ఆదేశం
- ఇంతవరకు రూ.4.2 కోట్ల విలువైన నగదు లిక్కర్ సీజ్
- కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరంకోట

జిల్లాలో పార్లమెంట్, శాసన సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో జరిగేలా చూడాలని వ్యయ పరిశీలకుల బృందం ప్రభాకర్ ప్రకాష్ రాజన్, ఆనంద్ కుమార్, ఆకాష్ దీప్ ఎన్నికల అధికారులకు, అకౌంటింగ్ బృందాలకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తో కలసి జిల్లా వ్యయ పరిశీలకుల బృందం తహశీల్దార్లు , ఎంపిడిఒలు, సహాయ వ్యవ పరిశీలకులు, స్టాటిక్ సర్వలెన్స్ , ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వలేన్స్ , అకౌంటింగ్ టీం , ఎంసిఎంసి , జిల్లా ఖర్చుల మానిటరింగ్ కమిటి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయినందున అభ్యర్థి ఖర్చు చేసే ప్రతి పైసా వారి ఖాతాల్లోనే జమ చేయాలనీ ఆదేశించారు. సోషల్ మీడియాలో, టి వి , పత్రికలలో వచ్చే ప్రకటనలను లెక్కగట్టి సంబంధిత అభ్యర్థుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. బ్యాంకులలో అనుమానాస్పందంగా జరిగే లావాదేవీలు, బదిలీల పై బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతిరోజు నివేదికలను అందించాలని తెలిపారు. వస్తు, నగదు పంపిణీపై దృష్టి పెట్టి కేసులు నమోదు చేయడంతో పాటు సమావేశాలకు, ప్రకటనలకు చేసే ఖర్చును పర్యవేక్షించాలని సూచించారు.

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షించడానికి , ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా వ్యయ కమిటీ, సి- విజిల్ , మీడియా మానటరింగ్ , ఎంసిసి , సోషల్ మీడియా తదితర విభాగాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లాలో మార్చి 16 నుండి నేటి వరకు రూ.92 లక్షల నగదు, 42 లక్షల విలువైన లిక్కర్ , 29 లక్షల విలువైన డ్రగ్స్ , 1 కోటి 81 లక్షల విలువైన బంగారు, వెండి వస్తువులు ,74 లక్షల విలువైన ఇతర సామాగ్రి ని కలిపి 4.2 కోట్లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ససమవేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ , జిల్లా ఎస్పి దీపిక , అడిషనల్ ఎస్పి అస్మఫర్వీన్, డిఆర్ఒ అనిత, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రాజన్

పరిశీలకుల సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత నియోజక వర్గాలకు చెందిన వ్యయ పర్యవేక్షణ బందాలతో ఒక్కొక్కరితో పరిశీలకులు సమీక్షించారు. నియోజక వర్గాల వారీగా పర్యవేక్షణ చేపట్టాలని, క్షేత్ర స్థాయి లో సందేహాలు ఉంటే వ్యక్తి గత నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన వ్యయ పరిశీలకులు

వ్యయ పరిశీలకుల బృందం ప్రభాకర్ ప్రకాష్ రాజన్, ఆనంద్ కుమార్, ఆకాష్ దీప్ శుక్రవారం కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. మీడియా మానిటరింగ్, మోడల్ కోడ్ కమిటీ, సోషల్ మీడియా, జిల్లా ఎక్స్పెండిచర్ కమిటీ, కంప్లైంట్స్, రిపోర్టింగ్ విభాగాలను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడివారి విధుల గురించి అడిగి, రిజిస్టర్లను పరిశీలించారు. వాహనాల జిపిఎస్ సిస్టంను, మద్యం చెక్ పోస్టల కోసం ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను తనిఖీ చేశారు. అనంతరం ఎడియా కేంద్రాన్ని సందర్శించారు.

జిల్లా వ్యయ పరిశీలకుల సెల్ నంబర్లు ఇవే

కంట్రోల్ రూమ్ నంబర్లు 08922-797120,797124

ప్రజాశక్తి-కలెక్టరేట్

జిల్లాలో వ్యయ పరిశీలకులు సెల్ నంబర్లను జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ఆయా నియోజకవర్గాల పరిధిలోని అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన ఫిర్యాదులను ఈ నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవచ్చు. అదేవిధంగా ఎన్నికలకు సంబంధించి అంశాలపై కంట్రోల్ రూము నంబర్లు 08922-797120, 08922-797124కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. అవసరమైన సమాచారాన్ని పొందవచ్చు. వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్ (విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం) సెల్ నెబరు 9030311714, ఆనంద్కుమార్ (రాజాం, బొబ్బిలి, చీపురుపల్లి, గజపతినగరం) సెల్ నెంబరు 9959211714, ఆకాష్ దీప్ (నెల్లిమర్ల, విజయనగరం, శంగవరపుకోట) సెల్ నెంబరు 9963411714

అట్టహాసంగా టిడిపి అభ్యర్థుల నామినేషన్

ప్రజాశక్తి-విజయనగరం కోట

విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం నామినేషన్ దాఖలుచేశారు. కలెక్టరేట్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.నాగలక్ష్మికి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పొలిట్బ్యూరోసభ్యులు పి.అశోక్గజపతిరాజు, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అదితివిజయలక్ష్మి గజపతిరాజు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని, బిజెపి నాయకులు భవిరెడ్డి ప్రసాద్రెడ్డి,రెడ్డిపావని, అప్పలనాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు అశోక్బంగ్లాలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోకజవర్గాల నాయకులతో జరిగిన సమావేశంలో అశోక్గజపతిరాజు మాట్లాడారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తును కాపాడుకుందామని అన్నారు. పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ తనను గెలిపించి ప్రజాసేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలనికోరారు. కార్యక్రమంలో సునీలా గజపతి రాజు , మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి , ఎచ్చెర్ల ఎమ్మెల్యే అభ్యర్థి నదుకుదుటి ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, జెడ్పి మాజీ చైర్మన్ చౌదరి బాబ్జి, కుసుమంచి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా కొండపల్లి నామినేషన్

గజపతినగరం : గజపతినగరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అట్టహాసంగా నామినేషన్ వేశారు. శుక్రవారం గజపతినగరం తహశీల్దార్ కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సూర్యకళకు శ్రీనివాస్ అందజేశారు. తొలుత టిడిపి కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా తరలి వెళ్లి వినాయకుని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలు సమర్పిం చారు. మరో సెట్ నామినేషన్ను కొండపల్లి లక్ష్మి సింధు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు కొండపల్లి కొండలరావు, గంట్యాడ శ్రీదేవి, టిడిపి నాయకులు బండారు బాలాజీ, గోపాల్రాజు, కొండపల్లి భాస్కర్నాయుడు, జనసేన పిఎసి సభ్యులు పడాల అరుణ, నాయకులు మర్రాపు సురేష్, బిజెపి నాయకులు దేవర ఈశ్వరరావు పాల్గొన్నారు.

కూటమి గెలుపుతో అభివృద్ధి సాధ్యం

నెల్లిమర్ల : ఎన్డిఎ కూటమి గెలుపుతో అభివృద్ధి సాధ్యమని జనసేన నెల్లిమర్ల అసెంబ్లీ అభ్యర్థి లోకం మాధవి అన్నారు. శుక్రవారం ఆమె టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులతో కలిసి భారీ ర్యాలీగా స్థానిక తహశీల్దారు కార్యాలయంలో నామినేషన్ వేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జి కర్రోతు బంగార్రాజు, సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్రావు, సువ్వాడ రవి శేఖర్ సమక్షంలో నామినేషన్ పాత్రలు ఆర్ఒ ఎం.నూకరాజుకు అందజేశారు. ప్రతి ఒక్కరూ ఎన్డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎమ్పి అభ్యర్థిగా కలిశెట్టి అప్పల నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతక ముందు రామ తీర్థం రామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ మహిళా అధ్యక్షులు సువ్వాడ వనజాక్షి, టిడిపి నెల్లిమర్ల, భోగాపురం మండల అధ్యక్షులు కడగల అనంద్ కుమార్, కర్రోతు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నాయకులు పోతల రాజప్పన్న, అవనాపు సత్య నారాయణ, నల్లం శ్రీనివాసరావు, కాళ్ళ రాజ శేఖర్, చింతపల్లి సత్యనారాయణ, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు నామినేషన్లు దాఖలు

నెల్లిమర్ల అసెంబ్లీ స్థానానికి శుక్రవారం 6 నామినేషన్లు దాఖలు చేశారని ఎఆర్ఒ డి.ధర్మరాజు తెలిపారు. ఏరుకొండ తేజ రాణి బహుజన సమాజ్వాది పార్టీ, లోకం నాగ మాధవి మూడు నామినేషన్లను జనసేన పార్టీ నుండి, కండమర్రి జయేష్ స్వతంత్ర అభ్యర్థిగా, కర్రి కృష్ణ సమాజ్వ్వాది పార్టీ నుండి మొత్తం ఆరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన వెల్లడించారు.

కోండ్రు మురళీ నామినేషన్

రాజాం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రిటర్నింగ్ అధికారి జోసెఫ్కు మాజీ మంత్రి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళి మోహన్ తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తల జన సమూహంతో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి మాజీ ఎంపిపి కోళ్ల అప్పలనాయుడు, నాలుగు మండలాల ముఖ్య నాయకులు హాజరయ్యారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా సుంకరి సతీష్ నామినేషన్

విజయనగరంటౌన్ : విజయనగరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా సుంకరి సతీష్ కుమార్ శుక్రవారం నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్కు అందజేశారు.

స్వతంత్రంగా మాజీ ఎమ్మెల్యే మీసాల గీత నామినేషన్

ఆత్మ గౌరవం కాపాడుకునేందుకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యేమీసాల గీత తెలిపారు. ఆమె స్వతంత్ర అభ్యర్థిగా తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో స్వార్థం కోసం తాను పోటీ చేయడం లేదన్నారు. ఆమె వెంట మాజీ కౌన్సిలర్ పెనుమజ్జి విజయలక్ష్మి, అనుచరులు పాల్గొన్నారు.

నామినేషన్ల కోలాహలం

జిల్లాలో ప్రధాన పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు శుక్రవారం తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ప్రముఖులు డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర, ఎమ్మెల్యే వి.కళావతి, పి.పుష్పశ్రీవాణి, అరుకు పార్లమెంటు స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పి.అప్పలనరస నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఉన్నారు.

ప్రజాశక్తి - సాలూరు

నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఉదయం డిప్యూటీ సిఎం రాజన్నదొర ముఖ్య అనుచరులతో కలిసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఆర్వో సి.విష్ణుచరణ్‌కు తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ జర్జాపు దీప్తి, గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్ పర్సన్ రెడ్డి పద్మావతి, ఎఎంసి మాజీ ఛైర్ పర్సన్ దండి అనంతకుమారి వున్నారు. అలాగే టిడిపి అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె భర్త జయకుమార్, కుమారుడు, తల్లితో కలిసి నామినేషన్ పత్రాలను ఆర్వో విష్ణు చరణ్‌కు అందజేశారు.

ఏం చేసిందని టిడిపిని గెలిపించాలి : రాజన్నదొర

రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి మేలు జరిగితే వైసిపికి ఓటు వేయాలని కోరిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. కరోనా అనంతరం ఏడాదిన్నర కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకునేందుకే సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేలు, ఎంపీలను గ్రామాలకు పంపించారని చెప్పారు. ఆయన ఆదేశాల మేరకే తామంతా ఇంటింటికీ తిరిగి ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్నామని అన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం తమదేనని అన్నారు. జగన్‌లా మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఎందుకు చెప్పలేరని ప్రశ్నించారు. నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులేమిటో చెప్పాలని సవాల్ చేశారు. ఆరేళ్లు ఎమ్మెల్సీగా ఉన్న సంధ్యారాణి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిపై తాను ఎప్పుడైనా చర్చకు సిద్ధమేనని అన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో గిరిజన యూనివర్సిటీని కొత్తవలసకు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం తరలిస్తే తమ ప్రభుత్వం గిరిజన నియోజకవర్గంలో ఏర్పాటు చేసిందని రాజన్నదొర చెప్పారు.

అరకు ఎమ్‌పి స్థానానికి రెండో రోజు నాలుగు నామినేషన్లు

పార్వతీపురం రూరల్ : అరకు ఎస్‌టి పార్లమెంటరీ నియోజకవర్గం స్థానానికి రెండో రోజు శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్‌లో నాలుగు నామినేషన్లు దాఖలైనట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. సిపిఎం అభ్యర్థిగా పాచిపెంట అప్పలనరస, వైసిపి నుండి గుమ్మ తనుజారాణి ఒక్కో సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా నిమ్మక జయరాజు, పాలక రంజిత్ కుమార్ కూడా నామినేషన్లు దాఖలు చేశారు.

అట్టహాసంగా కళావతి నామినేషన్

సీతంపేట : పాలకొండ నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని విశ్వాసరాయి కళావతి అట్టహాసంగా పార్టీ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను ఆర్ఒ కల్పనాకుమారికి శుక్రవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కళావతి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో పాలకొండ నియోజకవర్గంతో పాటు రాష్ట్రమంతా వైసిపి విజయకేతనం ఎగురువేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు.

కోటదుర్గ ఆలయంలో పూజలు

పాలకొండ: వైసిపి తరపున శుక్రవారం నామినేషన్ సమర్పించడానికి సిద్ధమైన ఎమ్మెల్యే వి.కళావతి ముందుగా కోటదుర్గమ్మ ఆలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను అమ్మవారి పాదాల చెంత ఉంచి పూజలు చేశారు. ప్రభుత్వ విప్ విక్రాంత్‌ను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి నామినేషన్

కురుపాం : ఎమ్మెల్యేగా పాముల పుష్ప శ్రీవాణి తన నామినేషన్‌ను దాఖలు చేశారు. చినమేరంగి తన కోట వద్ద ప్రత్యేక పూజలు చేసి వైసిపి మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, అరుకు ఎంపి అభ్యర్థి డాక్టర్ తనూజరాణితో కలిసి స్థానిక తహశీల్దార్ కార్యాలయనికి వెళ్లి ఎమ్మెల్యేగా తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వివి రమణకు సమర్పించారు. అనంతరం రావాడ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ భారీ మెజార్టీ సాధించి జగనన్నకు కానుకగా ఇవ్వడం ద్వారా కురుపాంకు ప్రత్యేక గుర్తింపు సాధించి సమగ్ర అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందామన్నారు. నామినేషన్ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం నియోజకవర్గానికి రెండు నామినేషన్లు

పార్వతీపురంరూరల్ : పార్వతీపురం శాసనసభ నియోజకవర్గానికి రెండో రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా గర్భాపు ఉదయభాను ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, టిడిపి అభ్యర్థిగా బోనెల విజయచంద్ర నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పాల్గొన్నారు.

బోసిపోయిన ఎల్విన్‌పేట, గుమ్మలక్ష్మీపురం రోడ్డు

నిర్మానుష్యమైన రోడ్లు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మన్యంలో మండే ఎండలతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ ఏడాది కనీవినీ ఎరుగని రీతిలో రోజువారి ఉష్ణోగ్రతలు అత్యధిక స్థాయిలో నమోదు కావడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. శుక్రవారం అత్యధికంగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో గుమ్మలక్ష్మీపురం , ఎల్విన్ పేట ప్రధాన రహదారి 11 గంటలకే జనసంచారం లేక ఇలా నిర్మానుష్యంగా కనిపించింది.

నానో ఎరువులపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - పాచిపెంట

తక్కువ ఖర్చుతో అవసరమైన సమయంలో త్వరితగతిన పోషకాలు అందించాలంటే సాంప్రదాయ ఎరువుల కంటే నానో ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని అమ్మవలసలో రైతులతో మాట్లాడుతూ నానో ఎరువులు తక్కువ ధరకే లభిస్తాయని, అన్ని రకాల పురుగుమందుల్లో కలిపి పిచికారీ చేసుకోవచ్చని అన్నారు. నానో ఎరువులతో కలిపి పిచికారీ చేసిన పురుగుమందుల ప్రభావం మరింతగా పెరుగుతుందని తెలిపారు పంటల్లో పోషకాల లోపాల సవరణకు మాత్రమే కాకుండా పైరుపై పిచికారీ చేయడం వల్ల భూమి భౌతిక స్వభావం దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. కావున పంటలు పెరుగుతున్న దశలో రైతులు నానో ఎరువులను వాడుకోవాలని సూచించారు. భూమి స్వభావం మెరుగుపడ్డానికి నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని పూత దశలో కలియ దున్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ కృష్ణ, ప్రకృతి సేద్య సిఆర్‌పి విజయ్, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు గుర్‌కరణ్‌సింగ్

షాడో వ్యయ రిజిష్టర్ నిర్వహించాలి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

షాడో వ్యయ రిజిస్టరు పక్కాగా నిర్వహించాలని అరకు పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గుర్ కరణ్ సింగ్ అన్నారు. సహాయ వ్యయ పరిశీలకులతో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో శుక్రవారం వ్యయ నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారంలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలపై దృష్టి సారించాలని, అందులో జరిగే కాఫీ, టీ, తాగు నీరు వంటి అంశాలతో సహా వాహనాల వినియోగం తదితర ప్రతి వ్యయాన్ని పరిశీలించాలని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి అశ్రద్ధ చేయరాదని ఆదేశించారు. అనుమతులు పొందిన వాహనాల వివరాలు నోడల్ అధికారి వద్ద ఉండాలని స్పష్టం చేశారు. వ్యయ నమోదులో పాటిస్తున్న విధానాలను సహాయ వ్యయ పరిశీలకులను అడిగి తెలుసుకున్నారు.

కంట్రోల్ రూమ్ ను సందర్శించిన పార్లమెంటరీ వ్యయ పరిశీలకులు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికలు అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్‌ను అరకు పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులుగా గుర్ కరణ్ సింగ్ సందర్శించారు. జిల్లాకు విచ్చేసిన ఆయన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎన్నికల ప్రవర్తన నియమావళి విభాగం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, సోషల్ మీడియా, వ్యయం, ఫిర్యాదులు, చెక్ పోస్టుల పర్యవేక్షణ నియంత్రణ, జియో టాగింగ్ వాహనాల పర్యవేక్షణ తదితర విభాగాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును వివరించారు. కార్యక్రమంలో డిఆర్ఒ జి.కేశవనాయుడు, ఎంసిసి నోడల్ అధికారి ఎండి గయాజుద్దీన్, సోషల్ మీడియా నోడల్ అధికారి యు.సాయి కుమార్, ఎంసిఎంసి నోడల్ అధికారి లోచర్ల రమేష్, సహాయ వ్యయ పరిశీలకులు ఆర్ రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా మాత, శిశు ఆరోగ్య వివరాల నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

మాతా, శిశు ఆరోగ్య వివరాలు పక్కగా నమోదు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు ఆదేశించారు. సీతానగరం, బలిజిపేట మండలాలకు చెందిన పిహెచ్‌సిల వైద్యాధికారులు, సిబ్బందికి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జగన్నాథరావు మాట్లాడుతూ గర్భిణులకు చేపడుతున్న ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు మాతాశిశు సంరక్షణ కార్డులో పూర్తి స్థాయిలో నమోదు చేసి సంబంధిత పోర్టల్‌లో ఆన్లైన్ చేయాలని, తద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షించవచ్చునని అన్నారు. అసాధారణంగా గుర్తించిన పరీక్షల నివేదికలను బట్టి హైరిస్క్ గర్భిణులను గుర్తించి, ప్రసవం పూర్తయ్యేంత వరకు సరైన వైద్యమందజేస్తూ, పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. పిహెచ్‌సిల్లో సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. కాన్పు తర్వాత శిశు ఆరోగ్య పర్యవేక్షణపై దృష్టి సారించాలన్నారు. బిడ్డ బరువు, టీకాలు, శ్వాస ప్రక్రియ తదితర వాటిపై నవజాత శిశువుల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. వివరాలు పోర్టల్‌లో, హెచ్‌బిఎన్‌సిలో ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. గర్భిణీలు నమోదు మొదటి త్రైమాసికంలోనే జరగాలని, తద్వారా పై వివరించిన ఆరోగ్య పర్యవేక్షణ పూర్తి స్థాయిలో అందజేయవచ్చున్నారు. ప్రిజం-10 పక్కగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, శిశువులు, కిశోర బాలికల్లో రక్తహీనతగా ఉన్న వారిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వడదెబ్బ, డీ హైడ్రేషన్ ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. జ్వరాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. దీర్ఘకాలిక రోగులు, టిబి వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఎఫ్‌డిపి, ఆరోగ్య సురక్ష, కంటి వెలుగు కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్ మోహనరావు, ఎఫ్‌డిపి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.వినోద్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ జగన్నాథరావు

26వ వార్డులో ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి విజయచంద్ర

26వ వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పార్వతీపురం

టిడిపికి ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని పార్వతీపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని 26వ వార్డులో టిడిపితోనే భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, బర్నాల సీతారాం, టిడిపి కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు, బడే గౌరు నాయుడు, వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు గుండ్రెడ్డి రవి, మజ్జివెంకటేష్, టిడిపి మండల నాయకులు చుక్క లక్ష్మీనాయుడు, అక్కేన ఎల్లంనాయుడు, చుక్క పోలినాయుడు జనసేన నాయకులు చందక అనిల్ కుమార్, గోవిందమ్మ, బిజెపి నాయకులు పార్వతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం చెక్‌పోస్టు పరిశీలన

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గుమ్మలక్ష్మీపురం చెక్ పోస్టును కురుపాం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి.వెంకటరమణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన తనిఖీలు పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం ఇతర సామాగ్రి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రామారావు ఉన్నారు.

లుంబేసులో ప్రచారం చేస్తున్న సిపిఎం అభ్యర్థి మండంగి రమణ

ఏజెన్సీలో సిపిఎం అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి -గుమ్మలక్ష్మీపురం

మే 13న జరగబోయే సాధారణ ఎన్నికల్లో ఇండియా వేదిక మద్దతుతో సిపిఎం తరపున పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ గిరిజన ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తాడికొండ, లుంబేసు పంచాయతీల్లో గల చాపరాయి, జంగిడిభద్ర, లుంబేసు, గౌడుగూడ, లప్పటి, మూలజమ్ము, కప్పలవలస గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గిరిజనుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఒకే ఒక్క పార్టీ సిపిఎం అని అన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థపూరి విధానాలతో రాజ్యాంగం గిరిజనులకు కేటాయించిన హక్కులు, చట్టాలు పూర్తిగా నిర్వీర్యమవుతున్నాయని అన్నారు. ఏజెన్సీలో గిరిజనులకు నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలు ఇచ్చే జిఒ నెంబర్ 3ను రద్దు చేశారని తెలిపారు. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఎ, జిసిసి సంస్థలు ఉన్న దిష్టిబొమ్మలుగానే ఉన్నాయని, గిరిజన సంక్షేమం పూర్తిగా విస్మరించాయని పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యక్తులకు కంపెనీల పేరుతో ఏజెన్సీలో విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ గిరిజనులను అడవి నుంచి దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇదే జరిగితే ఆదివాసీ జీవనానికి ఆటంకం తప్పదని అన్నారు. వైసిపి, టిడిపిలకు ప్రశ్నించే ధైర్యం లేదన్నారు. గిరిజన బతుకులు బాగుపడాలంటే, హక్కులు, చట్టాలకు రక్షణ ఉండాలంటే మన తరుపున పార్లమెంటు, అసెంబ్లీలో ప్రశ్నించే వ్యక్తి ఉండాలని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి పార్లమెంటుకు, అసెంబ్లీకి పంపిస్తే సమస్యలపై పోరాటానికి వీలుంటుంది అన్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు పువ్వల మోహన్ రావు, ఎం.సన్యాసిరావు, బి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే శంబంగి ఆస్తి రూ.7.56 కోట్లు

ప్రజాశక్తి-బొబ్బిలి

వైసిపి బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఆయన సతీమణి చిన్నమ్మలు ఆస్తులను నామినేషన్ అఫిడవిట్‌లో పొందుపరిచారు. చరాస్తి రూ.2,31,60,216, స్థిరాస్తి రూ.5,25,24,000 ఉన్నట్లు చూపించారు. అప్పు రూ.18,97,089 ఉన్నట్లు చూపించారు. ఎమ్మెల్యే శంబంగి పేరు మీద చరాస్తి రూ.55,36,245, స్థిరాస్తి రూ.3,91,30,000, అప్పు రూ.9,49,345 ఉన్నట్లు అందులో వెల్లడించారు. భార్య చిన్నమ్మలు పేరిట చరాస్తి రూ.1,76,25,171, స్థిరాస్తి రూ.1,33,94,000, అప్పు రూ.9,47,744 ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

మోడల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశానికి 21న పరీక్ష

ప్రజాశక్తి - కురుపాం

ఎపి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశానికి ఈనెల 21న (ఆదివారం) పరీక్షను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఉళ్లక్కి రామలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకుని, ఆన్లైన్‌లో హాల్ టికెట్లు పొంది ఉన్న విద్యార్థులకు ఈనెల 21న మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు జరుగుతుందన్నారు. ఉదయం 9గంటలకు కేంద్రానికి విద్యార్థులు హాజరు కావాలని అన్నారు.

భామిని : విద్యా సంవత్సరం 2024-25లో స్థానిక మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఈనెల 21 న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ రఘుపాత్రుని శివకుమార్ తెలిపారు. ఆదర్శ పాఠశాల లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు 9 గంటలకల్లా వుండాలని ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లు https://cse.ap.gov.in, https://apms.apcfss.in/StudentLogin.do వెబ్ సైట్ల నుంచి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. లేకుంటే ప్రింటెడ్ అప్లికేషన్/ ఆధార్ కార్డు తెచ్చుకుంటే పాఠశాలలో హాల్ టికెట్ పొందవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు/ ఇంగ్లీషు మాధ్యమాల్లో రాయవచ్చని తెలియజేసారు. వంద సీట్లకు గానూ 215 మంది దరఖాస్తు చేసుకున్నారని, పరీక్ష సజావుగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఏమైనా సందేహాలుంటే ప్రిన్సిపల్, మోడల్ స్కూల్, భామిని, 9440322964 ను సంప్రదించవలసిందిగా కోరారు.

మరోసారి అవకాశమివ్వండి

- బహిరంగసభలో బొత్స సత్యనారాయణ
- అట్టహాసంగా నామినేషన్

ప్రజాశక్తి-చీపురుపల్లి

రాష్ట్రాభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం మరొక్కసారి వైసిపికి అవకాశం ఇవ్వాలని వైసిపి అభ్యర్థి, విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన వైసిపి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఆర్‌డిఒ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి బి.శాంతికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు చీపురుపల్లి మూడు రోడ్ల కూడలిలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. గతంలో కూడా తాను నామినేషన్ వేసినప్పుడు చీపురుపల్లి నియోజకవర్గ ప్రజలంతా ఆశీర్వదించారని, ఈ సారి కూడా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఈ ఐదేళ్లు పాటు జరిగిన అభివృద్ధి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. మూడు దఫాలుగా తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, ఈ కాలంలో నియోజకవర్గంలో అనేక సమస్యలు పరిష్కరించామని తెలిపారు. మళ్లీ తనను, విజయగనగరం పార్లమెంటు అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. నామినేషన్ వేసిన అనంతరం విలేకర్లతో మంత్రి బొత్స మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంలో అన్ని విధాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేసాననే నమ్మకంతో నామినేషన్ వేసానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పాలనను చూసి కన్నుకుట్టి చంద్రబాబునాయుడు అండ్ కో చెప్పడానికి ఏమీ లేక, చేసిందేమీలేక లేని పోని అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తయారు చేస్తానని బొత్స అన్నారు. కార్య క్రమంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నాలుగు మండలాల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, ఎస్‌విరమణరాజు, బూర్లె నరేష్, తాడ్డి వేణుగోపాలరావు, పొట్నూరు సన్యాసినాయుడ నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

శంబంగి నామినేషన్

బొబ్బిలి : వైసిపి బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చినప్పలనాయుడు అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. వైసిపి కార్యాలయం నుంచి శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి ఎమ్మెల్యే శంబంగి.. నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి పూజలు చేశారు. అనంతరం రైల్వే ఫ్లైఓవర్ డౌన్ ఆంజనేయస్వామి ఆలయం వరకు భారీ ర్యాలీ చేసి, బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శంబంగి మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేగా సుజయకృష్ణను ప్రజలు గెలిపిస్తే స్వలాభం కోసం టిడిపి పంచన చేరారని విమర్శించారు. టిడిపిలో చేరిన రాజులు అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పేదలకు, పెత్తందారులకు యుద్ధం జరిగితే... బొబ్బిలిలో రైతు బిడ్డకు, రాజుకు సమరం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.సాయిశ్రీకి నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, వైసిపి సీనియర్ నాయకులు తూముల భాస్కరరావు, అప్పికొండ నిర్మల, శంబంగి వేణుగోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య నామినేషన్

గజపతినగరం : గజపతినగరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా బొత్స అప్పలనర్సయ్య నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం గజపతినగరం తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి సూర్యకళకు బొత్స అందజేశారు. బొత్స అప్పలనర్సయ్య భార్య అనురాధ కూడా తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి అందజేశారు. కార్యక్రమంలో విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, నారాయణమూర్తి రాజు, యువ నాయకులు బొత్స సాయి గురునాయుడు, జెడ్‌పిటిసిలు గార తవుడు, వర్రి నరసింహమూర్తి, వైస్ ఎంపిపి మంత్రి అప్పలనాయుడు పాల్గొన్నారు.

జన సందోహం నడుమ కడుబండి నామినేషన్

శృంగవరపుకోట : శృంగవరపుకోట నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం కోసం నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. కొత్తవలస నుంచి బైక్ ర్యాలీతో, కోలాటం, డప్పులతో ఎస్.కోట చేరుకున్నారు. పట్టణంలోని దేవిగుడి వద్ద నామినేషన్ పత్రాలపై కడుబండి శ్రీనివాసరావు సంతకం చేసి, అనంతరం పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా కడుబండి మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ ఆశీస్సులు, ఆదరాభిమానం తనపై ఉండాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శోభా హైమావతి, కుంభా రవిబాబు, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, కొప్పలవెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినరామునాయుడు, జిసిసి ఛైర్‌పర్సన్ స్వాతిరాణి, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీతో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ఉపాధి పనుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

మండలంలోని కుందర తిరువాడ పంచాయతీలో శుక్రవారం ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మరాపు సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ కేంద్రంలో వామపక్షాలు, రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాలతో ఉపాధి హామీ చట్టం వచ్చిందని తెలిపారు. నిరుపేద రైతులకు, కూలీలకు, వలస కూలీలకు ఎంతో ఉపయోగపడే ఉపాధి చట్టాన్ని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యం చేసి ఎత్తివేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం గతేడాది రూ.90వేల కోట్లు ఉపాధి చట్టానికి ఖర్చుపెడితే ఈ ఏడాది కేవలం రూ.60వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించడం దుర్మార్గమన్నారు. ఎలాగైనా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలన్న దురుద్దేశంతో ఉపాధి పనుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం జరుగుతుందని, దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. గతంలో టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీరు, మజ్జిగ సరఫరా చేసేవారని, పనిముట్లయిన గుణపాలు, పార్లు, తట్టలు కొని ఇచ్చేవారని, మేట్లకు ఐదు రూపాయల ప్రోత్సాహం ఇచ్చే వారిని, ఇప్పుడు అవన్నీ తీసివేయడమంటే ఉపాధి పనుల వద్ద కూలీలు విసిగు చెందేలా పనిచేస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో ఉపాధి పనుల వద్ద మౌలిక సదుపాయాలన్నీ వెంటనే కల్పించాలని, ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా ఒక్క పూట మాత్రమే పని చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఉపాధి చట్టాన్ని ఎత్తివేయడానికి ప్రయత్నిస్తే ఉపాధి కూలీలంతా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడాలని, దీనికి ఎప్పుడూ వ్యవసాయ కార్మిక సంఘం సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

కూలీలతో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ